అనుబంధాలూ, అభిజాత్యంకన్నా ఆర్థికబంధం బలమైంది కనుక మనిషి రాజీ పడక తప్పదేమో!

# ఈ దేశం మరి బాగుపడదు

అప్పాజీ

కూరెళ్ళ కోనేరు గట్టుప్రక్క చిన్న మిద్దిల్లు.

మిద్దింటిలో మంగరాజు, మంగరాజు తల్లి తాయారమ్మ, తాయారమ్మ కోడలు మంగమ్మ. మంగమ్మ కిద్దరే పిల్లలు. అంతటితోనే ఆపరేషనన్నారు. భవిష్యత్తు గురించి ఇప్పటినుంచే బంగారు కలలు కంటున్నారు.

''మంగమ్మా! చూడవే ఈ కరపత్రం. కూడబెట్టినవాడు మేడ కడతాడట. మిద్దిల్లు మేడిల్లు కావాలి. క్రిందిని రెండు గదులు, పైని ఒకే ఒక గది. ఇద్దరు బాబులకు చెరో గది, పై గది నీకూ, నాకూను''

భార్యాభర్తలు నిండుగా ముసిముసి నవ్వులు నవ్వుకున్నారు.

సిన్న జీతం, పిడకలు, వాడ్డీలు. కోళ్ళ యవ్వారం, లచ్చిం పొంగిపోయి గుడిసింటిని మిద్దెగా మార్చేసినారే!" తిట్టుకుంటూ పోయింది ముసలమ్మ.

"తిడితే తిట్టింది, పది పిడకలకు సరిపడ్డ పేడ దొరికిందంటూ" మంగమ్మ ముసలమ్మను తిరిగి తిట్టలేదు....

పీకుతున్న కాళ్ళను తన చేతులతోనే పట్టుకుంటోంది తాయారమ్మ.

"నాన్నమ్మా! అలా పడుకోవే! భుజాలు



"మీ పెద్దన్న చూడండి. అన్నీ వుండి కూడా మీ అమ్మను తప్పించుకున్నాడు. మన కంటగట్టాడు....అయినా తనపేర నెల నెలా విడువకుండ డబ్బు పంపిస్తున్నాడు. మీ రెండో అన్నకు యెప్పుడు చూసినా అప్పులు.... అప్పు చేయందే గడవదంటాడు. ఇక తల్లి నెక్కడ చూస్తాడు?"

"అందుకనే మాటి మాటికీ చెపుతున్నాను. కష్టపడి కూడబెట్టాలి మనమూ, మన పిల్లలూ సుఖపడాలి. ఒకరికింత పెట్టేటట్టుండాలిగాని చేయి చాచి యాచించకూడదు" అంటుండగా రోడ్ల మీదపోతున్న గేదెలు వేసిన పేడకోసం మంగమ్మ పరుగు తీసింది. మంగమ్మ చేతిలోని పేడను మరో ముసలమ్మ లాక్కోబోయింది. వయసులోవున్న మంగమ్మదే పై చేయి కావటంతో ముసలమ్మ కాస్తా వీగిపోయింది.

"ఏం పొగరే దొంగముండకు. ఏ ఊర్నించో వొచ్చినావు. సినేమాహాల్లో

నేను పడతాను, కాళ్ళు తమ్ముడు పడతాడు" అంటూ మనుమలిద్దరూ నాన్నమ్మ శరీరాన్ని పంచుకున్నారు.

"నా బాబు నా బాబు! ఎప్పుడు పిలిచినా విసుక్కునేవారు. ఇవాళ పిలవకుండానే వచ్చారు....ప్రాణం సుఖం గుందిరా— పట్టండి పట్టండి."

"మామ్మా! ....మరి .... మరేమో! .... నువ్వు చచ్చిపోయావనుకో! చెవి నాగుజోడు, ముక్కులో కమ్మలు చేతి వుండి మురుగులు.... ఎవరిని తీసుకోమంటావే!"

"అదా! ....అవన్నీ మీకే బాబూ! పిడికెడు బుగ్గిచ్చే నా చిన్న కొడుకు మంగరాజుకే — పెదబాబు డబ్బయితే పంపుతున్నాడుగాని చూస్తున్నదంతా మీ అమ్మా నాన్నా కదు బాబూ! రోజూ పిలిచినా, పిలవకపోయినా కాళ్ళు చేతులు పట్టండి. నా వొంటి మీది మూడు తులాల బంగారం మీదే!"

ప్రక్కనుంచే చూస్తున్న తల్లి మంగమ్మ వైపు కొడుకు లిద్దరూ విజయగర్వంతో చూశారు — తమ పాచిక పారిందంటూ.

"బంగారం ఆ రోజుల్లో ఏ వందలో కొన్నది ఈనాడు రెండు వేలై కూర్చుందత్తమ్మా! అమ్మి ఏదైనా వ్యాపారంలో పెట్టుకుంటే మంచి లాభం కిడుతుంది, వీటి స్థానంలో చవకబారు వస్తువులు పెట్టుకోవచ్చును. దొంగల భయముండదు మీకా దృష్టి సరిగా ఆనటంలేదు. కంటిపువ్వుల వలన ఎవరైనా మోసం చేయవచ్చును... తెలివితేటలుండాలి గాని ఏ వ్యాపారమైనా లాభసాటే!"

తాయారమ్మ వెంటనే సమాధానం చెప్పలేకపోయింది.

"మంగమ్మా! నాకా దృష్టి సరిగా ఆనేదు. పగలైనా మసక మసక చీకటిలో మసలినట్టుంటుంది. చచ్చింతరవాత ఒంటిమీది బంగారం కోసం ఎందరో ముందుకొస్తారు నాటా కావాలంటూ. నీవన్నట్టు ఈవేళే తీసుకో. మార్చి ఏదైనా వ్యాపారం పెట్టుకో. ఇద్దరినీ బాగా చదివించుకో. మీరు బాగుండటమే నాక్కావలసింది మంగమ్మా!"

మంగమ్మ కొడుకులిద్దరకూ అర్థరూపాయిచ్చి పకోడీలు తీసుకురమ్మంది.

"మామ్మా! గట్టి పకోడీలు కొరకలేవని మెత్తని పకోడీలు వేడి వేడివి ఉల్లిపాయలు వేసి చేసినవి తీసుకొచ్చాము తింటూ కూర్చో!" అంటూ గాలం పట్టుకుని చెరువుకు పోయి గంట శ్రమపడి పది చేపల్ని పట్టుకొచ్చారు.

"ఒడ్డునే కూర్చోండిగాని లోపలికి పోయారో మునిగిపోతారు. ప్రమాదాలు చెప్పిరావు బాబూ." అంటుండగా మంగమ్మ పిల్లల చేతిలోని చేపల్ని తీసుకుని కూరగా తయారుచేసింది.

"చుట్టుప్రక్కల పిల్లలందరూ చేపలు పడుతున్నారు. మీ అబ్బాయితో చెప్పి గాలం కొనిపించాను, శ్రమపడ్డందుకు పది చేపలు దొరికాయి అత్తమ్మా!"

"కోటి విద్యలు కూటికోసమే మంగమ్మా! ఇలాంటి పనులు వందచెయ్యి రాణిస్తాయి. పద్ధతికి వ్యతిరేకమైన పనులెప్పుడూ చెయ్యకూడదు"

"వేడి వేడిగా వున్నప్పుడే అన్నం తినండి. రోజూ తిన్న తిండివేరు, ఈవేళ భోజనం వేరు. మనుమలిద్దరూ గాలంతో పట్టిన రెండు రకాల చేపల కూర. గరమ్మసాలా పెట్టి చేశాను. మీకు సరిగా ఆనదని ముళ్ళవీ తీసిపెట్టాను" అంటూ గిన్నెల్ని తాయారమ్మ ముందు పెట్టింది.

అన్నం తింటున్న తాయారమ్మకు మంగమ్మ నెమ్మదిగా విసురుతూ. "రేపు లక్ష్మివారం ఒంటినున్న వస్తువులు తియ్యకూడదు ఈ వేళ బుధవారం. వస్తువులు




"అలాగేనమ్మా! ఒప్పుకున్నానుగా! రూపాయిని పది రూపాయిలు చేసుకుని నొకరిని చేయి చాపకుండా 'ఔరా' అన్నట్టు బ్రతకాలమ్మా!" అంటూ తాయారమ్మ భోజనం చేసింది. నులక మంచంమీద నడుం వాల్చింది. మనుమలిద్దరూ కాళ్ళు, చేతులు పడుతున్నారు, మంగమ్మ వీధిలోని కంసాలిని పిలుచుకువచ్చి అత్తమ్మ చెవినున్నవి, ముక్కు పుడకల్ని పైకి తీయించింది.

"పిలవగానే వచ్చి చాలా సహాయం చేశావు బ్రహ్మం రేపు మేటినీ ఆటకెళ్ళి మా ఆయన సహాయంతో లోపలికిపోయి సినీమా చూడు"

"అలాగే! ఇప్పటి కిరదజను మార్లు టిక్కెట్టులేకుండానే మీ ఆయన సహాయంతో సినీమా చూశాను" అంటూ ఆచారి యింటికి పోయాడు.

కడుపునిండా భోజనం. మనుమలిద్దరూ చేస్తున్న సేవకు తాయారమ్మకు పగలే గాఢంగా నిద్రపట్టింది. అప్రయత్నంగా కనుపిస్తున్న పెద్దకొడుకు ముకుందం

"చూడండి! ముసలమ్మకు సేవ చేయలేకపోతున్నాను. వచ్చేపోయే బంధువులు, గుమతం విడిచిపెట్టను. మధ్యమధ్య పల్లెటూరి మాటలు. వచ్చిపోయే బంధువుల వద్ద నాకెంతో అవమానంగా వుంటోంది ఆ మాటలు మన పిల్లల కలవాటైతే తప్పించలేమండీ! మెల్లగా మీ చిన్న తమ్ముడికి అంటగట్టండి. నెలకింతని ముట్టచెపుతుంటే కళ్ళకద్దుకుంటాడు".

"నిజమేననుకో! చూసి చూసి పొమ్మని చెప్పలేం కదా! ముసలితనం. ఆమె బాధపడితే మనసు క్షేమంకాదే"

"పాత చాదస్తం బాగా ఒంటపట్టింది. ఏ అనాథాశ్రమంలోనో విడిచిపెట్టి రమ్మనటం లేదుకదా! కడుపున పుట్టిన చిన్న కొడుకు మంగరాజు దగ్గరకు మంచి మాటల మీద పంపించమంటున్నాను. ఏ పని కానీయండి లౌక్యంగా చేసుకోవటంలో వుంది మరి."

"రెండు రోజులాగు మరి. తమ్ముడ్ని చూడాలని వుంది. నాతో నీవు కూడా వస్తావా అమ్మా అని అడిగి చూస్తాను. కాదనదు అక్కడే వుంచి పెద్దాసుపత్రిలో కళ్ళు చూపించండి. నెలనెలా విడువకుండా డబ్బు పంపిస్తానంటే మంగమ్మ ముసలమ్మను నెత్తిన పెట్టుకుంటుంది. డబ్బుహూ, దాని ప్రాణానికి అంతే" అనగానే ముకుందం భార్య శాంతించింది.

"చూడమ్మా! తప్పుగా అర్థం చేసుకోనంటే నేనొక విషయం చెపుతాను. నీవు

నాకు భారమని కాదుగాని మంగరాజు నిన్ను చూస్తానంటున్నాడు. పిల్లలిద్దరూ బడికి పోతే మంగమ్మ చేసే చిన్న చిన్న వ్యాపారాలకు నీవు కాపుండాలట! వీలున్నప్పుడు పెద్ద డాక్టర్లకు కళ్ళు చూపించి నయం చేసుకోవచ్చును. ఇంటికి పెద్దవాడిని. నెల నెలా నీకు డబ్బు పంపిస్తుంటాను."

తాయారమ్మ ఊ అనక తప్పలేదు.

"నేను ముగ్గురు కొడుకుల తల్లినిబాబూ. నా దృష్టంతా రెండోవాడి మీద. తెచ్చుకుంటున్నాడు- చేతులారా పాడుచేసుకుంటున్నాడు. వాడి భార్య అమాయకురాలు. మనసులో బాధ వెళ్ళగ్రక్కలేక మూగదానిలా నా వైపు చూసేది. వాడికెక్కక పోయినా దానికైనా అప్పుడప్పుడు సహాయం చేస్తుండు బాబూ!"

"అలాగే నమ్మా! రేపే ప్రయాణం. తమ్ముడు కారణమడిగాడనుకో. హాస్పిటల్‌లో చూపించుకోవడానికి వచ్చానని చెప్పు" అంటూ ముకుందం తల్లిని తీసుకువచ్చి మంగరాజు, మంగమ్మల కప్ప చెప్పాడు. చేతిలో డబ్బు పెట్టి నెల నెలా మనీఆర్డర్ ద్వారా అమ్మ గురించి డబ్బు పంపిస్తానని చెప్పి వచ్చాడు. తాయారమ్మ బరువు బాధ్యతలు మోయటానికి కొడుకూ కోడలూ ఆనందంగా అంగీకరించారు.

మ[illegible]ం పన్నెండు గంటలకు తాయార[illegible] మెలకువ వచ్చింది. "కన్ను మూ[illegible]నో, లేదో అన్న-చిన్నన్న కనుపించార్రా."

"వాళ్ళకేం? బాగానే వుంటారు- అన్నయ్య పంపే మనీఆర్డర్ వచ్చేతేదీగా! ఇవాళో, రేపోరావచ్చును. తలంచుకుంటూ పడుకుంటే అవే కలలోకొస్తాయమ్మా! గేటు దగ్గర నిలబడి సినిమా చూస్తుంటానా! రోజూ అవే కలలు."

"మా కాలం వాళ్ళు కలలు నమ్మతారు. ఈ కాలం కుర్రాళ్ళు కలలు నిజంకాదంటారు" అంటుండగా ఒకాయన పెద్ద కోడి తెచ్చి మంగమ్మ కమ్మచూపుతున్నాడు.

"మంగమ్మా! దొంగకోళ్ళు అమ్ముతుంటారు. పట్టుబడితే పోలీసు స్టేషన్ వరకూ వెళ్ళవలసివస్తుంది. లాభంమాటటుంచు చేతి డబ్బూపోదుతుంది. ఇల్లూ వాకిలీ, తినటానికి తిండీ, ఇద్దరురత్నాల్లాంటి పిల్లలున్నారు. అన్యాయంగా డబ్బుసంపాదించటానికి ప్రయత్నించకే మంగమ్మా!" అని హితోపదేశం చేయబోయింది తాయారమ్మ.

"నిజంగా ఇది ఎత్తుకొచ్చిన కోడిలా వుంది అత్తమ్మా! పంపించేస్తాన్లే" అంటూనే కోడిని తెచ్చిన వాడిని కనుకుంటూ వెనుకవైపుకు రమ్మన్నట్టు సౌంజ్ఞ చేసింది. వాడిచేతిలో పది రూపాయలుపెట్టి అరవకుండా తడిగుడ్డ కప్పి నోటిలో ఉల్లిపాయ పెట్టి బుట్టకింద దాచింది.

మంగళవారం అందరూ తినే రోజు. కొవ్విన కోడిపెట్ట మాంసం తినాలని మంగమ్మ మనసు వువ్విళ్ళూరి పోతోంది. భర్తను ప్రక్కకు పిలిచింది. రావిచెట్టు దగ్గర కోయించి కూర తయారుచేయించింది.... "మామ్మా! ఈ రోజు ఎక్కువ తినవలసి వుంటుంది."

"నాకు పిడికెడన్నం చాలుర్రా!"

"ఏం కూరనుకున్నావ్? పెట్ట కూర. అమ్మ కొని తయారు చేయించింది."

"అంటే ఆ దొంగకోడిని కొన్నారన్న మాట! నా మాట కాదని కొని కూర చేశారు. నిజాయితీగా బ్రతక్క దానికి దొంకతిరుగుడు పనులెందుకురా? నే చచ్చినా ఆ కూర ముట్టను" అని శపథం చేసింది తాయారమ్మ.

"లాభనష్టాల లెక్కలు నీకు తెలుసునా మామ్మా! సగం కూర ప్రక్కవారికి పది రూపాయల కమ్మడం జరిగింది. అంటే మన పెట్టుబడి పది రూపాయలు వచ్చేశాయన్నమాట! మిగిలినది మన కుటుంబానికి అది లాభమన్నమాట! పది రూపాయలకు కొని మనమేమీ వుంచుకోకుండా అరేసు రూపాయలకే అమ్మామనుకో! అది నష్టమన్నమాట! బడిలో లాభనష్టాల లెక్కలు చెపుతారు. ఎందుకని? వాటిని చూసి నేర్చుకోవాలి మామ్మా!"

"అన్యాయం, అబద్ధాలు-ఇవంటే నాకు పడవురా. మీ యిష్టం."

మంగమ్మ అత్తకు వినపడకుండా మునిముని నవ్వులు నవ్వుతోంది. ఇంతలో ఆ వార్డు పోస్టుమన్ సింహాచలం మనీ ఆర్డర్లు పట్టుకొచ్చాడు.

"తాయారమ్మా! మనీఆర్డరు ఫారం మీద వేలిముద్ర పెట్టమ్మా! అబ్బాయిచేత సాక్షి సంతకం చేయిస్తాను" అంటూ ఆమె వేలిముద్ర తీసుకున్నాడు.

"ఫారం కింద అంతా బాగున్నారని రాశారా బాబూ?"

"ఆఁ- అంతా బాగున్నారని రాశారు. వేరే ఉత్తరంలో అన్ని విషయాలు రాస్తారులే మామ్మా!.... మరో పన్నాలుగు వేలిముద్రల మనీఆర్డర్లున్నాయి. గంగమ్మ గవరమ్మ అప్పయమ్మ— వీళ్ళందరూ ఇంటిదగ్గరే వుంటుంటారు. ఇదిగో మంగరాజూ! నాతో వస్తావేంటి సాక్షి సంతకాలకు."

"ఓ తప్పకుండా! నీ మాట ఎప్పుడు కాదన్నాను సింహాచలం. ఇద్దరమూ టీ తాగి బయల్దేరుదాం - ఆ పని పూర్తయేసరికి గంటయినా పడుతుంది" అంటుండగా మంగమ్మ వీధిలోని టీ కొట్టు నుంచి పావలా టీ పట్టుకువచ్చిచ్చింది సింహాచలానికి. మంగరాజుకు.

"పోయిన్నెల కనకరాజొచ్చాడు. యా

## అహం

ప్రత్యూష పవనంలా నీ వలపు
నా ప్రత్యంగాన్ని స్పృశిస్తోంది-
పురాకృత బంధం
నన్ను
పృథివిన బ్రతికిస్తోంది—
ఎందుకు-ప్రియా-ఎందుకు?
చలికి చలికి



ఈ వలపు కడలిన
అమృతం సాధించావ్!!
మరివ్వదెందుకు
హాలాహలం ఉందని అపోహ
నీకు!
సాంద్రత కొరవడి
సందర్భాని కనువర్తనమై
సందర్శనానుభూతి
కరువైందని-భ్రమ నీకు—
అంత ఎత్తున అచల శిఖరం నవ్వినా,
ఎంత ఎత్తుకు కడలి కెరటం రువ్వినా,
ఆకాశం అందు-
ఆధారం భూమి-
ఆకాశం నొసట
అందంగా మెరసినా
నభంనుండి నక్షత్రం
అధోముఖంగానే రాలి
పృథివిని కమ్మితే,
మిగిలేది బూడిద—

—వాణీ రంగారావ్

నెల నీవొచ్చావు సింహాచలం".

"అవును మామ్మా వారానికొకరం మారుతుంటాము. ఈ వారం మనీ ఆర్డర్లు, రిజిష్టరీలు, బంగీలు నే చూసుకోవాలి.... ఎండనక, వాననక తిరగాలి. కష్టం కని పెట్టిన వాళ్లు ఏదో చేతిలో పెడుతుంటారు. కాఫీ నీళ్ళకు కూర ఖర్చుకు పనికొస్తుందని "

"ప్రతీ వాళ్లు ఇష్టపడి ఇస్తున్న డబ్బు. అన్యాయం డబ్బు కింద రాదు .... ఎండా కాలం. పిట్టమనిషి మధ్యాహ్నం పూట రోడ్డుమీద కనుపించేవారు కాదు మా ఊర్లో. పోస్టుమేన్‌కి మాత్రం ఇంటింటికీ తిరగటం తప్పదు. మా ముసలాయన బ్రతికున్న రోజుల్లో ఉత్తరాలిచ్చి పోతున్న వారిని పిలిచి గ్లాసుతో మజ్జిగ యిచ్చేవారు. ధర్మం నాలుగు పాదాలమీద నడిచిన రోజులు. ఈ రోజుల్లో అడిగావో పిర్యాదు చేస్తారు "

"తండ్రి ధర్మగుణం మంగరాజు కబ్బింది మామ్మా."

"మగాడు మంచిగానే వుండటానికి ప్రయత్నిస్తాడు బాబూ!....ఆడది పని వివ్వదు....నా పిల్లలు, నా మొగుడు స్వార్థం" అంటుండగా డబ్బు వచ్చినట్టు తెలిసినవారందరూ వచ్చి వేలిముద్రలు పెట్టి డబ్బు తీసుకుని వెళ్ళిపోయారు.

"నాకు శ్రమ తగ్గించావు మంగరాజూ! డబ్బు వచ్చిందన్న వార్త తెలియచేయగానే అందరూ ఇక్కడికే వచ్చారు. నీపని ప్రతి ఫారంమీనా సాక్షి సంతకం చెయ్యటం "

"అలాగే సింహాచలం."

"ఈ పన్నాలుగు మనీ ఆర్డర్లలో ఒకటో రెండో తప్పించి తక్కినవాళ్ళంతా యింతో, అంతో వున్నవాళ్ళే.... లేనట్టు దొంగ సర్టిఫికేట్లు పుట్టించి నెల నెలా డబ్బు తీసుకుంటున్నారు మామ్మా!"

"నిజంగానా?"

"అవును మామ్మా! ఇప్పుడు డబ్బు తీసుకువెళ్ళిందే గంగమ్మ— ఇల్లూ వాకిలుంది. పాడిగేదె పెద్దవాళ్ళ ఇళ్ళలో పాచిపని. జీవితమంతా ఆదా!"

"అలాగా! గవర్నమెంటుని మోసం చేసి డబ్బు కాజేస్తున్నారన్నమాట. తెలిస్తే ఎంత ప్రమాదం "

"అడుగడుక్కీ మోసం. దగా. అరిచరిచి మన నోరారిపోవాలిగాని ఫలితం శూన్యం అందరికీ అందింది. అసలైన పేదది అప్పలనరసమ్మకు అందలేదు పాపం చేతితో జోలె పట్టి ఏ గంజికో వెళ్ళుంటుంది. మరి వీళ్ళ జీవితాలు చెపితే పెద్ద పురాణం. చెప్పకపోతే ఏమీ లేదు. యిలాంటి మనీ ఆర్డర్లు నిజంగా అతి

**ఋణార్తారావం**

ఎవ్వనిచే జనించు ధనమెవ్వని
గీమున నుండు పైడియై
ఎవ్వనియందు డిందు కరుణేశ్వరు
డెవ్వడు ? మూల బొక్కసం
బెవ్వ డనాథమవ్యలయుడెవ్వడు ?
పైకము తానె యైనవా
డెవ్వడు ? వానినర్థ ధవు నీశ్వరు
నేను ఋణంబు వేడెదన్.

-బంకుపల్లి పార్వతీశ్వరశాస్త్రి

పేదవారికి, నిలవనీడ లేనివారికి చేరాలి. చేరవలసిన వాళ్ళకు చేరటంలేదు" అనుకుంటూ సింహాచలం మిగిలిన బీటులోకి పోయాడు.

మంగమ్మ అత్తపేర వచ్చిన డబ్బును జాగ్రత్తగా లెక్కపెట్టి పెట్టెలో భద్రపరచింది. అత్తమ్మను భోజనం చేయమని బలవంతం చేస్తోంది.

"నేముందుగానే చెప్పాను. ఆ కూర ముట్టనని ఇంకేమైనా వుంటే పెట్టు, లేదా గంజిపోసుకు తింటాను."

మంగమ్మకు రోషం పుట్టుకొచ్చింది.

"మా నిజాయితీగా బ్రతికేదాన్లా మాట్లాడుతున్నావత్తమ్మా! నీ పెద్ద కొడుకు నీతి నిజాయితీగా బ్రతుకుతున్నాడంటావా? కాంట్రాక్టు డబ్బుల్లో సగానికి సగం కాజేస్తున్నాడు. నీ రెండో కొడుకు కట్టుకున్న ఇల్లాలికి కడుపునిండుగా అన్నం పెట్టలేకపోతున్నాడు .... ఆఖరు కొడుకు అన్యాయంగా ఆర్జించిన డబ్బు నీకు పెడుతున్నాడంటావు. న్యాయంగా పోతే మనకు దక్కేది పుణ్యమేకాని, కడుపు మాత్రం నిండదు అత్తమ్మా! ఎక్కడికక్కడ సర్దుకుపోవాలిగాని మడతపేచీలు వేస్తే మాత్రం ఒకడుగు ముందుకు వేయలేము. తెలిసిందా?" అంటూ పొడి మెతుకుల్లో గంజి పోసింది. ఆవకాయ నంజుకు తినమంది.

ఇంతలో అప్పలనరసమ్మ వచ్చింది మంగమ్మను చల్లన్న మడగటానికి.

"నీ గురించి పోస్టుమేన్ సింహాచలం చూశాడు అప్పలనరసమ్మా! గవర్నమెంటిచ్చిన నెలసరిభత్యంతీసుకొచ్చాడు. మళ్ళీ రేపే తీసుకువచ్చేద. నువ్వాఫీసుకు వెళ్ళినా సాక్షి సంతకం చేయందే ఇవ్వడం జరగదు. అందుకని రేపే ఇక్కడకువచ్చి కూర్చో. నీ డబ్బు నీకిస్తాడు సింహాచలం".

"ఈ డబ్బులొస్తున్నాయని ఊరిమీద తిరిగే మా గుంటడు ముందుగానే పది రూపాయ లప్పు చేశాడంట. ఇస్తావా చస్తావా అని కూర్చున్నాడు పీకలమీద. నీ దగ్గరుంటే ఇయ్యి మంగమ్మా! రేపు వాడ్డీతో సహా తీసుకుందువుగాని "

"నా దగ్గరేముంది? ఓ ఇరవై రూపాయి లున్నట్టున్నాయి. అందులో నీకో పది సర్దుతానులే! వుండిలేదనటం నా ఇంటావంటాలేదు అప్పలనరసమ్మా! చేతనైన సహాయం చేస్తూనే వుంటాను" అంటూ పది రూపాయలు అప్పల నరసమ్మ చేతిలో పెట్టింది మంగమ్మ.

'ముసిల్దాన్ని- ఇక్కడా, అక్కడా తెచ్చుకుని తినెయ్యడమేగాని చేతిలో నయాపైస పెట్లడుకదా-నెలనెలా డబ్బొచ్చేసరికి ఏదో బొంకి పది ఇరవై కాజేస్తున్నాడు."

"అంతే ఈ కలికాలపు పిల్లలు. రేపిక్కడికి రావాలి సుమా! నీ డబ్బు నీవు తీసుకుని నా డబ్బు నాకిచ్చేయి."

"అలాగే" అంటూ గంజితపేలా చేతిని పట్టుకుని అప్పల నరసమ్మ మర్నాడు సింహాచలం తనకీయబోయే డబ్బుని తలచుకుంటూ ఏడు గుడుల నీడను చేరుకుంది.

"పది రూపాయల కెంత తీసుకుంటావే మంగమ్మా?"

"అప్పనంగా వచ్చిన డబ్బేకదత్తమ్మా పదికి ఐదు. ఏ కూర ఖర్చుకైనా పనికొస్తుంది "

"అది అప్పనంగా వచ్చిన డబ్బుకాదే! గవర్నమెంటు పేదవారికిస్తున్న నెలసరి సహాయం "

"నీకుమాత్రం వస్తే తీసుకోవా?

"ఛా! ముగ్గురు కొడుకుల తల్లిని. దిక్కుమొక్కు లేనిదానిలా దొంగ పత్రాలతో ముష్టి బ్రతుకు బ్రతకమంటావా? ఎప్పటికీ చేయను. చచ్చినా బ్రతికినా తాయారమ్మ తాయారమ్మే!"

మంగమ్మ వికటంగా నవ్వింది.

అత్తమ్మ నిజాయితీని వేళాకోళంచేసేటట్టుందా నవ్వు.

"రెండో కొడుకు దగ్గరకు ఎలాగూ వెళ్ళలేవు. పెద్ద కొడుకు తీసుకొచ్చి మా కంటగట్టాడు. చిన్న కొడుకు తనదగ్గరుండటానికి తగవంటాడనుకో. అప్పుడైనా పేదవారికిచ్చే నెలసరి డబ్బు పుచ్చుకుంటావా, లేదా?"

ఆ ప్రశ్నకు తట్టుకోలేకపోయింది

తాయారమ్మ

మంగమ్మ కఠినమైన మాటలకు తల్లడిల్లిపోయింది.

ముగ్గురు కొడుకుల తల్లిగా తనకెందుకాగతి కలగాలని మదనపడిపోతోంది....

మర్నాడు అప్పలనరసమ్మ రావటము మనీ ఆర్డరు తాలూకు డబ్బు పుచ్చుకోవటము మంగమ్మ దగ్గర తీసుకున్న పది రూపాయలతోపాటు వడ్డీ అయిదు రూపాయలు కట్టడంకూడా జరిగింది. అంతా అస్పష్టంగా చూస్తూ చెవులకి వింటున్న తాయారమ్మ మంగమ్మ మునుదురోజన్న మాటలు స్ఫురణకు తెచ్చుకుని కిమ్మనలేకపోయింది.

మాటవరుసకోమారు "పువ్వులు పక్వానికొచ్చినట్టున్నాయి. హాస్పిటల్‌లో చూపించి ఆపరేషన్ చేయిస్తే ప్రతిదానికీ మీ మీద ఆధారపడవలసిన అవసరముండదు మంగరాజూ".

"మరికొన్నాళ్ళు పోవాలమ్మా! నేనే స్వయంగా తీసుకెళ్ళి పెద్దడాక్టరు గారికి చూపిస్తాను."

"కళ్ళు సరిగా ఆననప్పుడే ఇన్ని మాటలంటోంది! మనసంపాదనపు చూసిదృష్టి. వచ్చిందో - మనల్ని బ్రతకనివ్వదు. అలాగే పడుండనీయండి" అని నిర్మొహమాటంగా చెప్పింది మంగమ్మ.

తాయారమ్మ లోలోన మండిపోతోంది. అవును మనిషిగా అందరి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడుతూ నీచమైన మాటలు పడుతున్నందుకు బాధపడుతోంది.

రోజులు మందంగా సాగుతున్నాయి.

మరుసటి నెల రావలసిన మనీ ఆర్డర్ రానే వచ్చింది.

"ఎవరది? కనకరాజు కదూ! పోయిన్నెల సింహాచలం తీసుకొచ్చాడు."

"ఇద్దరూ కాదు మామ్మా! నేను దేవుడ్ని— కొత్త రిజర్వు పోస్టుమేన్ని."

"కూర్చోబాబూ! అందరూ బాగున్నట్టు రాశారా? చదివి వినిపించు దేవుడూ? కొడుకూ, కోడలూ చెరువుగట్టుకెళ్ళారు."

"ఈ మనీఆర్డరు మీ పెద్దబ్బాయి పంపింది కాదు మామ్మా! దిక్కులేనోళ్ళకు, కొడుకులూ, కూతుళ్ళు, తలనీడ లేనోళ్ళకు గవర్నమెంటు చేసే నెలసరి సహాయం. గవరమ్మ, గంగమ్మ, అప్పలనరసమ్మ తక్కిన వాళ్ళకు వచ్చినట్లే నీక్కూడా ఈ మనీఆర్డర్ వస్తుంటుంది మామ్మా!"

తాయారమ్మ నిలువునా నీరైపోయింది.

"ప్రతీ నెల మా పెద్దబ్బాయి పంపటం లేదన్న మాట.

"లేదు మామ్మా? ఆఫీసులో రోజూ మనీఆర్డర్లు బీటువారీ నెంబర్లు నేనేగా వేస్తున్నాను. చాల కాలం నుంచి ఈ మనీఆర్డర్ నీ పేర రావటం చూస్తున్నాను."

"మా పెద్దబ్బాయి పంపిస్తున్నాడనే కొడుకూ, కోడలూ చెపుతున్నారు."

"లేదు మామ్మా! మీ పెద్దబ్బాయి కరణం మునసబుల్ని పట్టి నీకిది వచ్చే ఏర్పాట్లు చేయించినట్టున్నాడు. ముసలిదానివి, కళ్ళానని దానివి మీ చిన్నబ్బాయికి అంటకట్టి ఈ నాటక మాడుతున్నాడు మీ పెద్దబ్బాయి" అంటుండగా మంగమ్మ మంగరాజు కోనేరునుంచి వచ్చారు.

ఎప్పుడూ రాని కొత్త పోస్టుమేన్ రావటంతో కంగారెత్తి మంగమ్మ దేవుడ్ని పిలిచి నెమ్మదిగా "అదెక్కడి నుంచి వచ్చిందో చెప్పావేమిటి?" అనడిగింది.

"ఉన్న దున్నట్టు చెప్పానమ్మా!" దేవుడంటుండగా:

"మీ బావగారు పంపించిన మనీఆర్డర్ వచ్చింది మంగమ్మా! అందరూ క్షేమంగా వున్నారట" అంది తాయారమ్మ వ్యంగ్యంగా.

"ముగ్గురు కొడుకుల తల్లిని. దిక్కులేని వాళ్ళ జాబితాలో నన్ను చేర్చారు.... దీనిని నేను తిరిగి పంపించేస్తున్నాను మంగమ్మా!"

"తిప్పి పంపితే నీకు పట్టేగతి ఆలోచించు అత్తమ్మా! నీ కంటి పువ్వు లలానే వుంటాయి. చేతికర్ర లాక్కోవలసి వస్తుంది. అందరి కాళ్ళూ పట్టుకుని అబ్బాయి సంపాదించింది కాదన్నావో.... ఆయనతో మనకు విరోధం.... డబ్బు రాబడి లేకపోయిందో మేమూ నిన్నాదుకోలేం. నాలుగు రోడ్ల మధ్యకూ లాగవలసి వస్తుంది. ఆఖరు దశలో యిన్ని బాధల్ని ఓర్చుకుంటావో మనీ ఆర్డరు తీసుకుంటావో తేల్చుకో అత్తమ్మా!"

సుఖంగా వున్న ప్రాణం దుఃఖంపాలు కావటం....

జోలె పట్టుకుని గంజి—జోలె పట్టుకుని బియ్యం, ఇంటింటికి అడుక్కుంటున్న అప్పలనరసమ్మలు గుర్తుకొచ్చారు.

తాయారమ్మ శరీరం కంపించిపోయింది.

"దేశంలో ఎందరో వెధవలు అన్యాయం పేరుతో ఆనందంగా బ్రతుకుతున్నారు. న్యాయం న్యాయమని నేనెందుకు కుక్కకన్న నీచమైన బ్రతుకు బ్రతకాలి?....ఆ ఒక్కటేకాదు దేవుడూ? అలాంటివి మరో నాలుగు మనీ ఆర్డర్లు తీసుకురా వేలి ముద్రలు పెడతాను. మూడుపూటలూ సుఖంగాతింటాను. మిద్దిల్లు మేడిల్లు చేస్తాను. బాగుపడని ఈ దేశం గురించి నేనెందుకు న్యాయంగా నడిచి బాధపడాలి? ముగ్గురు కొడుకుల తల్లిని సగర్వంగా తీసుకుంటాను. ఇన్నాళ్ళూ తెలియక వేలిముద్రలు పెట్టాను. ఈ మాయ తెలిసి మరీ సంతోషంగా వేలిముద్రలు పెడుతున్నాను దేవుడూ!"

ఉరకలువేసే యౌవనంలో వున్న మంగమ్మ విజయ గర్వంతో, పీగిపోయిన మూడుకాళ్ళ ముసలి తాయారమ్మను చూసి కొంటెనవ్వు నవ్వింది. ●

